క్లుప్తంగా

ముదిరాజ్ మహాసభను జయప్రదం చేయాలి

మద్దిరాల : హైదరాబాద్‌లో ఈ నెల 8న జరిగే ముదిరాజ్ మహాసభను జయప్రదం చేయాలని ముదిరాజ్ సంఘం మండల నాయకుడు యాటకారి మహేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముదిరాజ్‌ల సమస్యలపై జరిగే ఈ సభకు మండలంలోని ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఉప్పలయ్య, వీరన్న, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా ప్రారంభోత్సవం నిర్వహించడం తగదు


మాట్లాడుతున్న నాయకులు

భానుపురి : సూర్యాపేటలో నిర్మించిన శాలివాహన భవన ప్రారంభోత్సవాన్ని సంఘ పెద్దలకు తెలుపకుండా ఒక్కరిద్దరు నాయకులతో నిర్వహించడ సరికాదని పట్టణ శాలివాహన సంఘం నాయకుడు సలిగంటి సత్యం అన్నారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కుల సంఘం నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, ఖమ్మంపాటి సైదులు, సిరివేరి కిరణ్, లింగయ్య, జానకమ్మ, వెంకటమ్మ, వావిరాల యాదగిరి, యల్లయ్య, గణేష్, జాని, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయం ఖాయం

అర్వపల్లి : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వజ్జె సైదులుయాదవ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో 70 ఏళ్లుగా జరగని అభివృద్ధిని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ కేవలం తొమ్మిదిన్నర ఏళ్లలో చేసి చూపించారని చెప్పారు. కిషోర్‌ను ఈసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం


సురేందర్‌ను సన్మానిస్తున్న యువకులు

తిరుమలగిరి : మండల నూతన గ్రంథాలయ చైర్మన్‌గా ఎన్నికైన మోడెపు సురేందర్‌ను గురువారం పలువురు యువకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నడిగూడెం : మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట కార్మికులు నిర్వహించిన సమ్మెలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ, రహీమా, నాగమ్మ, మణెమ్మ, అంజమ్మ, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంధు చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న ఎస్ఏ.రజాక్

మద్దిరాల : కుల వృత్తుల వారి బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మద్దిరాల మండల కేంద్రానికి చెందిన 19 మంది లబ్ధిదారులకు బీసీ బంధు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, వీరన్నగౌడ్, వెంకన్నగౌడ్, నర్సయ్యగౌడ్, లింగారెడ్డి, కళింగారెడ్డి, సర్పంచ్‌లు యాకయ్య, వెంకన్న, ఎంపీడీఓ సరోజ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

కోదాడరూరల్ : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. గురువారం అల్వాలపురంలో నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా తమ్మరలో నూతన పశువైద్య ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ మీసాల శోభారాణి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంపటి పద్మ, సామినేని నరేష్, కృష్ణయ్య, శ్రీదర్, సైదాబీ తదితరులు ఉన్నారు.


పశువైద్య ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నేటి నుంచి మహాప్రస్థానం సేవలు


సూర్యాపేటలోని మహాప్రస్థానంలో కాటికాపరులతో మాట్లాడుతున్న మంత్రి


పెన్‌పహాడ్ : చీదెళ్లలో గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

సూర్యాపేట : సూర్యాపేటలోని మహాప్రస్థానం సేవలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రూ.4.20 కోట్లతో ఆధునీకరించిన మహాప్రస్థానంలో గురువారం కాటికాపరులతో మంత్రి జగదీష్‌రెడ్డి సమావేశమయ్యారు. శుక్రవారం ఈ మహాప్రస్థానం అందుబాటులోకి రానున్న నేపథ్యంలో అంత్యక్రియల నిమిత్తం వచ్చే వారి నుంచి కాటికాపరులు తీసుకునే రుసుముపై చర్చించారు. మహాప్రస్థానానికి వచ్చే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అంత్యక్రియల నిమిత్తం రూ.6వేలు మాత్రమే తీసుకోవాలని నిర్ణయించారు. ఈ ఖర్చు రాష్ట్రంలోనే అతి తక్కువ అని చెప్పారు. అద్దె ఇళ్లలో ఉండే ప్రజల కోసం ఈ మహాప్రస్థానంలోనే అంత్యక్రియల నుంచి కర్మకండలు పూర్తయ్యే వరకు అద్దె కాటేజీలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అతి తక్కువ ఫీజుతో పదిమంది కుటుంబ సభ్యులు ఉండేలా రెండు కాటేజీలను సిద్ధం చేశామన్నారు.

కేసీఆర్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి

పెన్‌పహాడ్ : తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాలు గ్రామాలు అభివృద్ధి చెందాయని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను ప్రారంభించారు. అలాగే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో రూ. 9.70కోట్ల వ్యయంతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. కాళేశ్వరం తొలి ఫలితం అందుకుంది పెన్‌పహాడ్ మండలమే అన్నారు. 2014కు ముందు బీడు భూములుగా ఉన్న గ్రామాలు, తండాలకు వందలాది కిలో మీటర్ల నుంచి గోదావరి జలాలను తెచ్చి సస్యశ్యామలం చేసింది బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, గుర్రం అమృతారెడ్డి, బిజిగ గోపి, కీర్తి వెంకట్రావు, వెన్న గోపిరెడ్డి, మరిపెల్లి సంతోష్, చింత రాంబాబు, మోదుగు నర్సిరెడ్డి, సైదిరెడ్డి, కొండమీది వెంకన్న, బాదె ధర్మయ్య, సొంటి శ్రీను, చేర్యాల శంకర్, రామకృష్ణారెడ్డి, దేశగాని శ్రీనివాస్‌గౌడ్, గొబ్బి రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో ఆదాయం


అవగాహన కల్పిస్తున్న ఏఈఓ శోభారాణి

అర్వపల్లి : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ తోటలు సాగు చేసి నెల నెలా ఆదాయం పొందవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.శోభారాణి అన్నారు. గురువారం కొత్తగూడెంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను ఉపయోగించుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుచేయాలని కోరారు. ఈ సమావేశంలో పతాంజలి ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి రంగు ముత్యంరాజు, రైతులు రామసాని శేఖర్, ఎడ్ల శ్రీనివాసరెడ్డి, ఉప్పల్‌రెడ్డి, కుంభం జాని, కొండల్‌రెడ్డి, రాజు అలివేలు, కరుణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల సమ్మె నోటీసు


అర్వపల్లి పీహెచ్‌సీలో సమ్మె నోటీసు అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

అర్వపల్లి : అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జాజిరెడ్డిగూడెం మండల ఆశా కార్యకర్తలు గురువారం స్థానిక పీహెచ్‌సీలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సీనియర్‌లను ఏఎన్ఎంలుగా గుర్తించాలని, రూ. 50లక్షల ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు పి.పద్మ, ప్రధాన కార్యదర్శి ఎస్. జ్ఞానసుందరి, అన్నపూర్ణ, యల్లమ్మ, నాగమ్మ, సైదమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయులు


గురు పూజోత్సవంలో పాల్గొని మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ

ఆత్మకూర్ (ఎస్) : రాష్ట్రంలో విద్యారంగ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ అన్నారు. గురువారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నెమ్మికల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలతా చంద్రారెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ మల్సూర్ నాయక్, మండల విద్యాధికారి ధారాసింగ్, సర్పంచ్‌లు వీరారెడ్డి, రవీందర్‌నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సన్మాన గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ


తిరుమలగిరి : తొండ గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్నేహలత


తిరుమలగిరిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజనీరాజశేఖర్


నూతనకల్ : ఎర్రపహాడ్‌లో చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ గుర్రం సత్యనారాయణగౌడ్

తిరుమలగిరి : మండల పరిధిలోని తొండ గ్రామంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత గురువారం బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాతవాహన రావు, గ్రామ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి, రామాంజనేయులు, వార్డు సభ్యులు నర్సయ్య, సిబ్బంది రాజు, యాకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

ప్రభుత్వం అన్ని పండుగలకు ప్రాధాన్యం ఇస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశా రు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, సిబ్బంది ఖదీర్, పరశురామ్ పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బతుకమ్మ చీరలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే విలీనం

భానుపురి : ఆర్టీసీ సమ్మెలో అమరులైన కార్మికుల త్యాగ ఫలితంగానే సంస్థను ప్రభుత్వంలో విలీనం చేశారని రీజియన్ జేఏసీ కన్వీనర్ బత్తుల సుధాకర్ అన్నారు. 2019 సమ్మెలో అమరులైన కార్మికుల త్యాగాలను స్మరించుకుంటూ గురువారం సూర్యాపేట డిపో ఆవరణలో వారి చిత్రపటాలకు నివాళులర్పించి మాట్లాడారు. ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అమరవీరులైన ఆర్టీసీ కార్మికుల త్యాగాలను వృథా కానివ్వబోమని, సంస్థ రక్షణ-కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ డిపో కన్వీనర్లు ఉప్పు లక్ష్మయ్య, సేవ్య, ఏడీసీ మల్లయ్య, రమేష్, వెంకన్న, హనీఫ్, ఎం.వీ. రెడ్డి, నర్సయ్య, హరి, సైదులు, సుమన్, జమీలా బేగం, ఎలేంద్ర, సునీత, ఉమారాణి పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి

అర్వపల్లి : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి, క్రీడా సామగ్రిని సమకూరుస్తోందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల క్రీడా ప్రాంగణాలకు 29 క్రీడా కిట్లను పంపిణీ చేశారు. అలాగే మండలంలోని 21 మంది లబ్ధిదారులకు బీసీబంధు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్‌కుమార్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు సీహెచ్. నర్సింహరాజు, ఎం. నవీన్, సర్పంచ్‌లు దానం సుజాత యాదగిరి, ఖమ్మంపాటి కర్ణాకర్, పి. పద్మ, జాల నర్సయ్య, ఎంపీటీసీ సభ్యులు రాచకొండ గీతాసురేష్, గంట సుమలతయల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ గురువారం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ శ్రీలతారాములు, మున్సిపల్ సిబ్బంది ఖదీర్, పరశురామ్, సంపత్, సోంమల్లు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్


అర్వపల్లి : క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంపీపీ మన్నె రేణుక, జెడ్పీటీసీ వీరప్రసాద్

గీతకార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


తుంగతుర్తిలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీచైర్‌పర్సన్ దీపిక, ఎమ్మెల్యే కిషోర్


నాగారం : మామిడిపల్లిలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ దీపిక, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తుంగతుర్తి : గీతకార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని రాజ్యసభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావుతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంగౌడ్, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ సొసైటీ చైర్మన్ పల్లే రవికుమార్‌గౌడ్, బీసీ కమిషన్ సభ్యుడు కోతి కిషోర్‌గౌడ్, రైతుబంధు సమితి జిల్లా కోర్డినేటర్ ఎస్ఏ రజాక్, జెడ్పీవైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరిగౌడ్, గౌడ సంఘం నాయకులు తునికి సాయిలు, మల్లయ్యగౌడ్, వెంకటనారాయణ, శ్రీనివాస్, సుధాకర్, రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీలు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహుజన విప్లవ వీరుడు సర్దార్ పాపన్నగౌడ్

నాగారం : దేశంలో మొఘల్ రాచరికానికి వ్యతిరేకంగా పోరాడిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగి, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం గీతకార్మికులకు సెఫ్టీమోకులను పంపిణీ చేశారు. సెఫ్టీమోకుల పనితీరును పరిశీలించారు. అలాగే గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంగౌడ్, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ సొసైటీ చైర్మన్ పల్లే రవికుమార్‌గౌడ్, బీసీ కమిషన్ సభ్యుడు కోతి కిషోర్‌గౌడ్, జెడ్పీవైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, సర్పంచ్ బిళ్ల పుష్పమాల, సత్తిరెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్, పాదిల రమేష్, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎర్ర యాదగిరి, చిల్లర చంద్రమౌళి, కూరం వెంకన్న, జంపాల రాజు, మహేందర్, కిరణ్, శ్రీను, నాయకులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ హంగులతో ప్రభుత్వ బడులు

- మన ఊరు–మన బడి పథకం ద్వారా సమకూరుతున్న వసతులు



చివ్వెంలలోని ప్రాథమిక పాఠశాల

చివ్వెంల : మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తుండడంతో నూతన కళను సంతరించుకుంటున్నాయి. చివ్వెంల మండలంలో 56 పాఠశాలలకు గానూ మన ఊరు - మన బడి కింద మౌలిక వసతుల కల్పనకు 20 పాఠశాలలు ఎంపికయ్యాయి. వీటి కోసం రూ.2.46 కోట్లు నిధులు కేటాయించారు. ఇప్పటి వరకు దాదాపు ఎనిమిది పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. ఒక్కో పాఠశాలకు రూ.4 లక్షలు కేటాయించి విద్యార్థులకు డ్యూయల్ డెస్క్ బెంచీలు, తరగతి గదుల్లో గ్రీన్ చాక్ బోర్డులు, ప్రతి తరగతి గదిలో విద్యుత్ ఆధునీకరణ పనులు చేపట్టి, లైట్లు, నాలుగు ఫ్యాన్లు బిగించారు. రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించి, హ్యాండ్ వాష్ బేషన్స్ ఏర్పాటు చేశారు. పాఠశాల పైకప్పులకు మరమ్మతులు చేపట్టారు. పాఠశాలల మొత్తానికి రంగులు వేశారు. ఇవే కాకుండా రూ.5 లక్షలు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధులతో బాల బాలికలకు వేర్వేరుగా టాయిలెట్ల నిర్మాణం కోసం నిధులు సిద్ధంగా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మిగతా పాఠశాలల్లో పనులు కొనసాగుతుండగా త్వరగా పూర్తి చేయాలని మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

చాలా ఆనందంగా ఉంది

గతంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటే తల్లిదండ్రులు నిరాకరించే వారు. నేడు ప్రభుత్వం మన ఊరు– మన బడి పథకం కింద పాఠశాలలను అభివృద్ధి చేయడం సంతోషంగా ఉంది. మౌలిక వసతులు సమకూరుతుండడంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది.

– తీకుల్ల సాయిరెడ్డి, పీఎస్, హెచ్ఎం, చివ్వెంల

వసతులు సమకూరుతున్నాయి

ప్రభుత్వ ఆలోచన ధోరణి అద్భుతంగా ఉంది. ఒకప్పుడు ప్రభుత్వ బడులు అంటే అనేక సమస్యలకు నిలయంగా ఉండేవి. నేడు పరిస్థితి పూర్తిగా మారింది. మన ఊరు – మన బడి ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలి.

– కె.గోపాల్‌రావు, ఎంఈఓ, చివ్వెంల

కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక


నలమాస భవాని (కొత్తగూడెం)


పాండవుల అశోక్ (కొత్తగూడెం)


ధరావత్ సందీప్ (పాశ్యానాయక్‌తండా)


ధరావత్ సంతోష్ (పాశ్యానాయక్‌తండా)


జి. మధూకర్ (ఆత్మకూరు)


ఎన్. మహేశ్వరి (ఆత్మకూరు)

తుంగతుర్తి : కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో తుంగతుర్తి మండలం నుంచి 11 మంది ఉద్యోగానికి ఎంపికయ్యారు. కొత్తగూడెం గ్రామానికి చెందిన నలమాస భవాని సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. కొత్తగూడెంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన తొలి యువతి కావడంతో ఆమెను గ్రామస్తులు అభినందించారు. కొత్తగూడెం వాసి పాండువుల అశోక్ ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. తూర్పుగూడేనికి చెందిన గుండగాని వినోజ్, సూర్యతండాకు చెందిన లకావత్ మంజుల సివిల్, వెంపటి గ్రామానికి చెందిన గుండగాని మధు బెటాలియన్, తండు మధు, ఆకుల నవీన్, మడిపెద్ది క్రిష్ణ, చెట్టుపాక శిరీష ఏఆర్ కానిస్టేబుల్స్‌గా, గొరోజు సతీష్, చెన్న శ్రీకాంత్ సివిల్ కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు.

నూతనకల్ : పోలీస్ పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని గ్రామాలకు చెందిన యువకులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మండల కేంద్రానికి చెందిన షేక్ షకీల్, చిల్పకుంట్ల గ్రామానికి చెందిన తొట్ల అన్వేష్, నెమ్మాది సతీష్, రవీంద్రచారి, తాళ్లసింగారం గ్రామానికి చెందిన జటంగి అంజయ్య, జటంగి సందీప్, మాచనపల్లి గ్రామానికి చెందిన బోడ వెంకన్న, సలిగంటి నవీన్, బోడ గణేష్, తాటి నరేష్, ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన గుండా వీరన్న, పసుల నరేష్, లింగంపల్లి గ్రామానికి చెందిన కొరివి మహేష్‌లు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు.

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన షేక్ జానిపాష కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాడు. దీంతో గురువారం గ్రామస్తులు ఆయనను శాలువాతో సత్కరించారు.

ఒకే ఇంట్లో ఇద్దరు ఎంపిక..

పాశ్యానాయక్ తండాలో ఒకే ఇంట్లో ఇద్దరు అన్నదమ్ములు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. తండాకు చెందిన ధరావతు సందీప్ ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపిక కాగా, అతని తమ్ముడు సంతోష్ ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. మండల వ్యాప్తంగా సుమారు 12మంది ఎంపికయ్యారు.

పెన్‌పహాడ్ : కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో అనంతారం గ్రామానికి చెందిన గద్దల రామకృష్ణ, సైరెడ్డి జగన్‌మోహన్ రెడ్డి, ఉప్పునూతల విజయలక్ష్మి, అనాజిపురం గ్రామానికి చెందిన వేల్పుల సైదులు, చీదెళ్లకు చెందిన సురభి మధు, చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన గండు రేణుక కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు.

ఆత్మకూర్ (ఎస్) : కానిస్టేబుల్ పరీక్ష తుది ఫలితాల్లో మండల వ్యాప్తంగా దాదాపు 20 మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. సివిల్, ఏఆర్, టీఎస్ఎస్పీ విభాగాల్లో వీరంతా ఉద్యోగాలు పొందారు. మండల కేంద్రానికి చెందిన గుద్దేటి మధూకర్ (సివిల్ కానిస్టేబుల్), ముత్యాల మాధురి (సివిల్ కానిస్టేబుల్), నవిలె మహేశ్వరి, ఏపూరుకు చెందిన వీరబోయిన పరమేష్ ఎంపికయ్యారు.

మద్దిరాల : కానిస్టేబుల్ ఫలితాల్లో మద్దిరాల మండల కేంద్రానికి చెందిన ఎరుకల గోపి, శేరి సందీప్ రెడ్డి, పోలుమల్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి నవీన్, ఉప్పుల లింగరాజు, ఏనుగుతల జంపన్న, రేసు తరుణ్, రేసు సతీష్, వల్లపు కావ్య, ముకుందాపురం గ్రామానికి చెందిన ఆలకుంట్ల ప్రసాద్, ఆలకుంట్ల సునీత, షేక్ రేష్మ, వనపర్తి చందన, మామిండ్లమడవ గ్రామానికి చెందిన దారవత్ రమేష్, చిన్ననెమిల గ్రామానికి చెందిన షకీల్, గోరెంట్ల గ్రామానికి చెందిన తాళ్లపెల్లి మహేష్, రెడ్డిగూడేనికి చెందిన హసానబాద వినయ్ ఉద్యోగాలు సాధించారు.

అంగవైకల్య నిర్మూలనకు కృషి చేయాలి


ఫిజియోథెరపీ నిర్వహిస్తున్న డాక్టర్ కృష్ణ

నూతనకల్ : ఫిజియోథెరపీ చేయించి పిల్లల్లో అంగవైకల్య నిర్మూలనకు కృషి చేయాలని ఫిజియోథెరపీ డాక్టర్ కృష్ణ అన్నారు. గురువారం మండల రీసోర్స్ భవనంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంగవైకల్య నివారణకు ఉపయోగపడే పలు ఎక్సర్‌సైజ్‌లను చేసి చూపించారు. పిల్లల తల్లిదండ్రులు ఇంటి వద్ద క్రమం తప్పకుండా ప్రతి రోజు పిల్లలతో ఎక్సర్‌సైజ్‌లు చేయించినట్లయితే అంగవైకల్యాన్ని జయించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వసతుల మెరుగుకు కృషి

కోదాడ : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే కోదాడ పట్టణంలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేసినట్లు కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధుల నుంచి మంజూరైన 7.50 లక్షలతో కోదాడ పట్టణంలోని 19వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోళ్ల లక్ష్మీప్రసన్న, కోటిరెడ్డి, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, బ్రహ్మారెడ్డి, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలకు దీటుగా అభివృద్ధి

మద్దిరాల : ప్రభుత్వాల సహకారంతో పల్లెలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని సర్పంచ్ గుండ్ల కొమరయ్య అన్నారు. గురువారం కుక్కడంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముక్కాల అవిలమల్లు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ బీసు పూలమ్మ వీరన్న, వెంకటయ్య, లింగంపెల్లి మల్లయ్య, రాపోలు నాగయ్య పాల్గొన్నారు.


కుక్కడంలో వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ గుండ్ల కొమరయ్య